క్లుప్తంగా

ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం



స్వామివారిని దర్శించుకుంటున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కనకాద్రిపల్లె అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గర్భగుడితో పాటు ఆలయాన్ని ప్రత్యేకంగా పూలతో అలంకరించి స్వామివారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. భజన మండలి సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, నాయకులు నందిపాడు గుర్విరెడ్డి, మబ్బు శివరామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై భయం వీడాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోకల సుబ్బారెడ్డి

కోవెలకుంట్ల: పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలపై భయం వీడాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు పోకల సుబ్బారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరీక్షలు, సన్నద్ధతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలపై ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. పరీక్షలకు మరో మూడు నెలల సమయం ఉందని, ప్రణాళికాబద్ధంగా చదివి సంసిద్ధులు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, అధ్యక్షుడు జీవీ సుబ్బారెడ్డి, హెచ్‌ఎంలు రాజయ్య, అరుణకుమారి, సభ్యులు రామచంద్రరాజు, మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాచకులకు దుప్పట్లు పంపిణీ



యాచకులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: స్థానిక రోటరీక్లబ్ భవనంలో శుక్రవారం యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త దివంగత సన్నిధి రాధాకృష్ణమూర్తి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు సన్నిధి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యాచకులకు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, డాక్టర్ బాలాంజనేయరెడ్డి, సభ్యులు శిల్పసుబ్రహ్మణ్యం, మోహనమూర్తి, శివరాకృష్ణ, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

డోన్ టౌన్ : పట్టణ శివారులో నివశిస్తున్న పేదలకు శుక్రవారం స్ఫూర్తి సేవా సంస్థ వ్యవస్థాపకుడు మధు దుప్పట్లు అందజేశారు. ఓ అజ్ఞాత దాత సహకారంతో పేద కుటుంబాలకు తాము దుప్పట్లు పంపిణీ చేశామని మధు తెలిపారు. పట్టణానికి చెందిన ఎస్‌ఎం బేకరి, వీడీ ట్రేడింగ్ యజమానుల సహకారంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు, గర్భిణులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సాయిరాం హాస్టల్ నిర్వాహకుడు నందికేశ్వర్ ఆర్థిక సాయంతో జంగాల కాలనీలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు జగదీష్, ఆంజి, వసంత్, భాస్కర్, వాసు, వెంకటరాముడు, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల సేవలు గుర్తుంచుకోవాలి

డోన్ టౌన్ : దేశానికి సేవలు చేసిన మహనీయుల త్యాగాలను ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట్రికె హరికిషన్,ఆవోపా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణకిషోర్,జొన్నలగడ్డ శ్రీనివాసులు, హెచ్‌ఎంలు వెంకటసుబ్బారెడ్డి, మురళీరెడ్డి,సామాజిక కార్యకర్త మమ్మద్‌రఫీ తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకుని ఆవోపా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కర్నూలు, నంద్యాల రైల్వే గేట్ల మధ్య ఉన్న అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నెహ్రూనగర్ నట్టగుట్ట కాలనీ హైస్కూల్లో సామాజిక కార్యకర్త మమ్మద్ రఫీ,హెచ్‌ఎం మురళీరెడ్డి ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు,సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూల మాలలు వేసినివాళులర్పించారు. పాతపేట హైస్కూల్లో హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు.. వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కరెంటు ఆదాతో భావితరాలకు భవిష్యత్

డోన్ టౌన్ : కరెంటు ఆదా చేయడంపై భావితరాల భవిష్యత్ ఆధారపడి ఉందని ఈఈ ప్రసాద్‌రెడ్డి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలో విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఈ రమణారావు, ఏఈ నాగేశ్వరరెడ్డి, టెక్నికల్ ఏఈ రమాదేవి, సబ్ ఇంజినీర్ రామకృష్ణ, జేఏఓ ఆదిలక్ష్మి, సిబ్బంది రామకృష్ణ, వెంకటేశ్వర్లు, చంద్రమౌళీ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు రాతలతో విషం చిమ్ముతున్న రామోజీ

- విద్యార్థుల విద్యపైనా రోత రాతలా ?
- మీ పిల్లలు ట్యాబ్‌లు వాడడం లేదా?
- ధ్వజమెత్తిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని, పేద విద్యార్థులకు సైతం కార్పొరేట్ విద్య అందజేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గుర్తు చేశారు. అయితే విద్యార్థులకు మంచి జరుగుతుంటూ ఓర్వలేక టీడీపీకి ఎల్లో మీడియా కొమ్ముకాస్తు విషం చిమ్ముతుందని విమర్శించారు. బనగానపల్లెలోని స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు.



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చివేశారని, అమ్మ ఒడి, విద్యా, వసతి దీవెనలు తదితర పథకాల ద్వారా పేదల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా పేద విద్యార్థులు పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం చదివేందుకు సీఎం చర్యలు చేపట్టారని, బైజ్యూస్‌లాంటి కంటెంట్ పేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్నారని వివరించారు. అయితే ప్రతిపక్ష టీడీపీ పార్టీకి కొమ్ముకాస్తున్న పచ్చ మీడియా పిల్లలను చెడగొడుతోందని... గాడి తప్పుతోందని విమర్శలతో గగ్గోలుపెడుతుండడం శోచనీయమన్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైన టీడీపీని అధికారంలోకి తీసుకురావాలన్న నీచ సంకల్పంతో ఎల్లో మీడియా ఇష్టారాజ్యంగా రోతరాతలకు పాల్పడుతుందని విమర్శించారు. పేద విద్యార్థులు ఇంగ్లిష్ మీడియం చదివితే ఏదో ప్రళయం వచ్చినట్లు ఎల్లో మీడియ కథనలు ప్రచురించడం హేయమైన చర్య అని ఖండించారు. పేదపిల్లలు ఇంగ్లిష్ చదువుతుంటే టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ పేద విద్యార్థులకు ట్యాబ్ అందిస్తుంటే విద్యార్థులు అందరు నాశనం అవుతున్నరాంటూ అసత్య వార్తలను వండివార్చుతున్నారని ధ్వజమెత్తారు. రామోజీ రావు, చంద్రబాబు, లోకేష్ పవన్ కళ్యాణ్ కుటుంబాల పిల్లలు ఎక్కడ.. ఏ మీడియంలో చదువుతున్నరో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. అలాగే వారి పిల్లలు లాప్‌టాప్‌లు ఐప్యాడ్‌లు ట్యాబ్‌లు వాడుతున్న విషాయాన్ని కూడా ప్రజలకు తెలియ జేయాల్సిన అవసరం ఎంతైన ఉందని, మరి మీ పిల్లలు గాడి తప్పుతున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి అస్యత్యారోపణలు మానుకోవాలని, లేని పక్షంలో పేదల తిరుగుబాటు చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని హెచ్చరించారు.

పేద విద్యార్థులపై అక్కసు కక్కుతున్న ఎల్లో మీడియా

- వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపాటు

డోన్ : ప్రపంచ స్థాయి పోటీ పరీక్షల్లో ఏపీ విద్యార్థులు పాల్గొని తమ సామర్థ్యాన్ని పరీక్షించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేస్తుంటే ఎల్లో మీడియా ప్రతి రోజు రోతరాతలు రాయడం హేయమని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగపు జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్ మండిపడ్డారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో శుక్రవారం వారు మాట్లాడుతూ పేదలకు, ధనికులకు జరుగుతున్న యుద్ధంలో ధనికులకు ఎల్లో మీడియా కొమ్ముకాస్తు పేదల పక్షాన నిలబడిన సీయం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. విద్య, సంపద కేవలం ఒక కులం, వర్గం వారి చేతుల్లోనే ఉండాలా అని వారు ఈనాడు అధిపతి రామోజీరావును నిలదీసారు.



మాట్లాడుతున్న రాష్ట్ర మీట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీరాములు

మీ పిల్లలు ట్యాబ్‌లు వాడడం లేదా?

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తుండటంతో విద్యార్థులు చెడు మార్గంలో పయనిస్తున్నారని ఈనాడు విష ప్రచారం చేయడం ఎంత వరకు సబబు అని శ్రీరాములు ప్రశ్నించారు. రామోజీరావు, రాధకృష్ణ, టీడీపీ నాయకుల సంతానం, కుటుంబ సభ్యులు ట్యాబ్‌లు వాడడం లేదా... అని నిలదీశారు. కేవలం పేద విద్యార్థులు మరింత పేదలుగా మిగిలి పోవాలని దురుద్దేశంతో ఎల్లో మీడియా ట్యాబ్‌ల పంపిణీపై అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ఈలాంటి అసత్య ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియాపై ఏదో ఒక నాడు ప్రజలు దండయాత్ర చేస్తారని హెచ్చరించారు. కేవలం చంద్రబాబునాయుడిని సీఎం చెయ్యాలనే లక్ష్యంతో రోతరాతలు రాస్తున్న ఎల్లో మీడియా తన విదానాన్ని మార్చుకోక పోతే పేదలే తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిలర్లు ఆర్ట్ రమణ, దారా హరినాథరెడ్డి, సుంకన్న, గొల్ల వెంకట్రాముడు, మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెండేకల్లు హుస్సేన్, యల్లేశ్వర్, మహేష్ కో ఆప్షన్ సభ్యులు కుమ్మరి రాజు పాల్గొన్నారు.

దశలవారీగా కాలనీల అభివృద్ధికి చర్యలు



కందకం అభివృద్ధిపనులను పరిశీలిస్తున్న చలం రెడ్డి

బేతంచెర్ల: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో పట్టణంలోని కాలనీలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కోటపేట, గౌరి పేట, డ్రైవర్స్ కాలనీల వెంట రూ. 3.70 కోట్లతో జరుగుతున్న కందకం అభివృద్ధి పనులను కమిషనర్ రమేష్ బాబుతో కలిసి చైర్మన్ పరిశీలించారు. పనుల పూరోగతిపై చర్చించారు. అలాగే దుర్గాపేట కాలనీ, ధరణీ టౌన్ షిప్పులో వేస్తున్న సీసీ రోడ్లు, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం సమీపాన వేస్తున్న మట్టి రోడ్లను చైర్మన్ పరిశీలించారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు ఖాజా హుసేన్, ఏఈ లు శేఖర్, రాజు పాల్గొన్నారు.

ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటిపల్లెలో గ్రామానికి చెందిన 37 మందికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్లను ఉచితంగా గ్రామ సర్పంచ్ బండి వరలక్ష్మి, గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బండి బ్రహ్మానందరెడ్డిలు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా గ్యాస్ స్టౌవ్, సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని, సిలిండర్‌కు రూ.350ల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

డోన్ : మహిళల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. స్థానిక 15వ సచివాలయం పరిధిలోని 27, 28 వార్డు కౌన్సిలర్లు వెంకట్రాముడు, సుంకన్నల ఆధ్వర్యంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు వర్తంపజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవతో నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్‌హుసేన్, కోఆప్షన్ సభ్యులు రాజు, నాయకులు వెంకటేష్, సుధాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

చీటింగ్ కేసులో నిందితుడి అరెస్టు

బేతంచెర్ల: పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన మరాఠి కటిక శేఖర్ బాబు ఫిర్యాదు మేరకు గత నెల 24న ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు చేశామని, ఆ కేసుసులో ఒక్కరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివ శంకర్ నాయక్ శుక్రవారం తెలిపారు. పట్టణానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ సుబ్రహ్మణ్యం, అతని తమ్ముడు జగదీష్, భార్య రేణుకా దేవి పేరుపై హనుమాన్ నగర్ కాలనీకి చెందిన మరాఠి కటిక శేఖర్ ఇంటిపైన దొంగ పత్రాలు సృష్టించి, రిజిష్టర్ చేసి ప్రైవేట్ ఫైనాన్స్‌లో రుణం పొందారు. ఈ కేసులో దొంగ పత్రాలు సృష్టించిన సుబ్రహ్మణ్యంను అరెస్టు చేసి డోన్ కోర్టుకు తీసుకెళ్లినట్లు ఎస్ఐ వెల్లడించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

బేతంచెర్ల: ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీఓ వెంగన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంబాపురం, ఆర్ఎస్ రంగాపురంలో సర్పంచ్‌లు గుమ్మగాల్ల రాజు, శ్రీనివాసులు, ఎంపీటీసీలు నాగ శేషు, వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు.

జీవితం.. అష్టావధానం లాంటిదే

కొలిమిగుండ్ల: మనిషి ఒడుదొడుకులను తన సామర్థ్యంతో,తెలివి తేటలతో అధిగమించాలి, అందుకే మనిషి జీవితం అష్టావధానం లాంటిదేనని తిరుపతికి చెందిన ప్రముఖ శతావధాని ఆముదాల మురళి అన్నారు. శుక్రవారం కొలిమిగుండ్లలోని మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆష్టావధానం కార్యక్రమం అలరించింది. అధ్యక్షులుగా ప్రముఖ కవి శ్రీవైష్ణవ వెంకట రమణ మూర్తి వ్యవహరించారు. నిషిద్ధాక్షరిగా గంగుల నాగరాజు,సమస్యా పురాణం దోనెపూడి నరేషబాబు, దత్తపదిగా ప్రసాద్,పురాణ పఠనం వైవి ఎస్ నారాయణరెడ్డి,వర్ణన చెన్నకేశవులు, అశువుగా రమణయ్య, న్యస్తాక్షరి బాల ఓబన్న,అప్రస్తుత ప్రశంసగా గుర్రప్ప వ్యవహరించారు. ఏక కాలంలో ఎనిమిది మంది పృచ్ఛకులడిగిన ప్రశ్నలకు ఒక్కొక్క ఆవృత్తిలో ఒక్కొక్క పాదం ఎవరిది వారికి చమత్కార ధోరణిలో అష్టావధాని సమాధానాలు చెబుతూ అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అబ్దుల్ కలాం, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, హెచ్‌ఎం బాలసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

23న లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

బేతంచెర్ల: మండల పరిధిలోని హెచ్ కొట్టాలలో ఈనెల 23న మార్గశిర మాస శుద్ధ ఏకాదశి శనివారాన్ని పురస్కరించుకొని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు లక్ష్మంపల్లె వెంకట్రాముడు, ఆలయ ధర్మకర్త రామచంద్రారెడ్డి, సర్పంచ్ వెంకటలక్షమ్మ తెలిపారు. స్వామివారి కళ్యాణం అనంతరం గ్రామ పురవీధుల గుండా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున్న హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని రహిమానుపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బద్దల నాగలక్ష్మణ్ రాజు అనారోగ్యంతో మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, గ్రామ నాయకులు శ్రీనాథ్ రెడ్డి తదితరులు నాగలక్ష్మన్ రాజు మృత దేహంపై పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రైతులు వివరాలు అందజేయాలి

కోవెలకుంట్ల: నంద్యాల- జమ్మలమడుగు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భూములు, స్థలాలు కోల్పోయే రైతులు తమ వివరాలు అందజేయాలని తహసీల్దార్ పుష్పకుమారి సూచించారు. భూములు కోల్పోయే రైతులు ఈ నెల 19న స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే త్రీజీ అవార్డ్ విచారణకు హాజరు కావాలని సూచించారు. మండలంలోని రేవనూరు, ఎం ఉప్పలూరు, కలుగొట్ల, జోళదరాశి, చింతకుంట్ల, కోవెలకుంట్ల, పొట్టిపాడు, గుళ్లదూర్తి గ్రామాలకు చెందిన రైతులు రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్నారన్నారు. వీరికి తగిన నష్ట పరిహారం చెల్లించేందుకు త్రీజీ అవార్డ్ విచారణ జరుపుతున్నామన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం



జెండాను ఆవిష్కరిస్తున్న జేసీఎస్ మండల కన్వీనర్ రాజారెడ్డి



ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తోళ్లమడుగు గ్రామ సచివాలయం ఆవరణలో సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఐకమత్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పులి రామకృష్ణారెడ్డి,నాయకులు విజయభాస్కర్‌రెడ్డి,పులి రామనాథరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, కొండయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంగపట్నంలో 'పల్లెకు పోదాం'

అవుకు: మండల పరిధిలోని సంగపట్నం గ్రామంలో ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎంపీడీఓ వివరించారు. అనంతరం సంగపట్నం గ్రామానికి సంబంధించి ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూరిన లబ్ధి, గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నాలుగన్నర ఏళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

కోవెలకుంట్ల: ఈ ఏడాది నిర్వహించిన విజ్ఞాన్ మేనతోన్ టాలెంట్ టెస్ట్‌లో స్థానిక జ్యోతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ సింధూరి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్ 29,30వ తేదీల్లో జరిగిన ఆన్‌లైన్ టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలకు చెందిన 135 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో 14 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ నెల 17న రాజమండ్రిలో జరిగే రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు హాజరవుతారని చెప్పారు.

ఫుట్‌బాల్ క్రీడలో డోన్ విద్యార్థి ప్రతిభ

డోన్ టౌన్ : ఇటీవల రాయలసీమ యూనివర్సిటీలో జరిగిన అంతర్ కళాశాల ఫుట్‌బాల్ టోర్నీలో డోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చుదువుతున్న ఖాజా హుస్సేన్ ప్రతిభ కనబరచి సౌత్ జోన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యినట్లు ప్రిన్సిపాల్ భారతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో ఖాజా హుస్సేన్‌ను సత్కరించారు. ప్రిన్సిపాల్తోపాటు వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి, ఫిజికల్ డైరెక్టరు చంద్రశేఖర్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు చెన్నైలో జరిగే సౌత్ జోన్ పోటీల్లో ఖాజా హుస్సేన్ రాయలసీమ యూనివర్సిటీ తరుపున పాల్గొంటాడని ప్రిన్సిపాల్ తెలిపారు.

సబ్ స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

బేతంచెర్ల: పట్టణంలోని డోన్ రహదారిలోని 33/11కేవీ సబ్ స్టేషన్‌లో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరైనట్లు విద్యుత్ ఏడీ మధు సూధన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు సబ్ స్టేషన్‌లో 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి చార్జ్ చేశామన్నారు. సబ్ స్టేషన్ పరిధిలోని రైతులకు నిరంతరాయంగా 9గంటల విద్యుత్ సరఫరాతో పాటు, పరిశ్రమలు, వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

గుట్కా, కర్ణాటక మద్యం బాటిళ్ల స్వాధీనం

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని కైప గ్రామ సమీపంలో కారులో తరలిస్తున్న గుట్కా బ్యాగ్‌లు, కర్ణాటక మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం వాహనలు తనిఖీ చేస్తుండగా ఏపీ 39 ఎంబీ 6151 నంబర్ కారులో వీటిని గుర్తించామన్నారు. వీటిని షేక్ ఆరీఫ్‌తో పాటు మరో వ్యక్తి వీటిని బళ్లారి నుంచి బనగానపల్లెకు తరలిస్తున్నారన్నారు. వీటి విలువ దాదాపు రూ.2లక్షల ఉంటుందని, షేక్ ఆరీఫ్‌ను అదుపులోకి తీసుకున్నామని, మరో వ్యక్తి పరారీ అయ్యాడన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగ కమిటీల నియామకం

బనగానపల్లె: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన జిల్లా అనుబంధ విభాగ కమిటీల ఎంపిక జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.

- జిల్లా బీసీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కె కంబగిరిస్వామి, కార్యదర్శులుగా ఎస్ వెంకటేశ్వర్లు, దుదేకుల దస్తగిరి, జాయింట్ కార్యదర్శులుగా ఉప్పరిసుబ్బారాయుడు, చిన్న మద్దిలేటి ఎన్నికయ్యారు.
- జిల్లా క్రిష్టియన్ మైనార్టీ సెల్ కమిటీ ఉపాధ్యక్షులుగా డి బాలరాజు, ప్రధాన కార్యదర్శులుగా పి విజయభాస్కర్, కార్యదర్శులుగా బి యోహన్, టీ సతీష్, జాయింట్ కార్యదర్శులుగా ఎన్ వెంకటేశ్వరరావు, జి శ్రీకాంత్ ఎన్నికయ్యారు.
- జిల్లా కల్చరల్ వింగ్ కమిటీ ఉపాధ్యక్షులుగా కె సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ చిన్నస్వామి, కార్యదర్శులుగా జె సుంకయ్య, ఎస్ తిరుపాల్, జాయింట్ కార్యదర్శులుగా తాటికొండ పెద్దబ్బి, జె సుదర్శన్, జిల్లా ఐటీ వింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కె అనిల్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శులుగా డి సర్వేశ్వర్‌రెడ్డి, జి కిరణ్ కుమార్‌రెడ్డి, జాయింట్ కార్యదర్శులుగా బి శ్రీనివాసరెడ్డి, పీఎల్ శివలింగారెడ్డిని ఎంపిక చేశారు.
- జిల్లా మహిళా విభాగం కమిటీ ప్రధాన కార్యదర్శిగా షేక్ షాజాహన్, కార్యదర్శులుగా కె పద్మావతి కె జంబులమ్మ, జాయింట్ కార్యదర్శులుగా కె అరుణమ్మ, ఎస్ పరిమల, జిల్లా మైనార్టీ సెల్ కమిటి ప్రధాన కార్యదర్శి షేక్ అక్బర్ బాషా, కార్యదర్శులుగా షేక్‌హుస్సేన్‌వలి, కె హుస్సేన్‌బాషా, జాయింట్ కార్యదర్శులుగా జె ఎక్బాల్‌బాషా, ఎస్ సయ్యద్‌రహీమాన్, జిల్లా పంచాయతీరాజ్ వింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా జి సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శులుగా ముల్లా మోహన్‌బాబు, కమ్మినేని కొండయ్య, జాయింట్ కార్యదర్శిగా కె పార్థసారధిరెడ్డి, జీఎల్ నరసింహారెడ్డిని ఎంపిక చేశారు.
- జిల్లా పబ్లిసిటీ కమిటీ అధ్యక్షులుగా పి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం శంకర్‌రెడ్డి, కార్యదర్శులుగా బి రామచంద్రారెడ్డి, పి ప్రసాదరెడ్డి, జాయింట్ కార్యదర్శులుగా బి వీరజగదీష్, ఎం సాయినాథ్‌రెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా జిల్లా రైతు విభాగం కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎం శివరామసుబ్బారెడ్డి, కార్యదర్శులుగా ఎస్ లోకేశ్వరరెడ్డి, ఏరాసి శ్రీరామిరెడ్డి, జాయింట్ కార్యదర్శులుగా ఎం ఈశ్వరయ్య, జి అయ్యప్పరెడ్డి ఎంపిక జరిగింది.
- జిల్లా ఎస్సీ సెల్ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎ బాబు, ప్రధాన కార్యదర్శిగా జి దుర్గప్రసాద్, కార్యదర్శులుగా ఎం రామారావు, ఎ సుబ్బరాయుడు, జాయింట్ కార్యదర్శులుగా కె నడిపిసుంకన్న, డి సుబ్బరాయుడు, జిల్లా ఎస్టీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎస్‌లక్ష్మణ్‌నాయక్, కార్యదర్శులుగా కె మద్దిలేటినాయక్, ఈ కుమారస్వామి, జాయింట్ కార్యదర్శులుగా హెచ్ ఈశ్వర్‌నాయక్, కె మురళీ కృష్ణ, జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీ ఉపాధ్యక్షులుగా జి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా పి సలీంబాషా, కార్యదర్శులుగా పి సుదర్శన్‌రెడ్డి, ఎం రియాజ్‌బాషా, జాయింట్ కార్యదర్శులు ఎం గురుబాబు,ఎస్ శివకృష్ణ, జిల్లా వాణిజ్య విభాగం కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎస్ వెంకటసుబ్బయ్య, కార్యదర్శులుగా ఎస్ రామశంకర్‌రెడ్డి, ఎల్‌బాబాఫక్రుద్దిన్, జాయింట్ కార్యదర్శులుగా ఎస్ వెంకటేశ్వరరెడ్డి, కె నారాయణరెడ్డి ఎన్నికయ్యారు.
- జిల్లా వికలాంగుల విభాగం కమిటీ అధ్యక్షులుగా పేరా నాగార్జునరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి రామ్మోహన్‌రెడ్డి, కార్యదర్శులుగా షేక్ చాంద్‌బాషా, షేక్ కరిముల్లా, జాయింట్ కార్యదర్శులుగా కె మురళి, టీ సుబ్బరాయుడు ఎన్నికయ్యారు. జిల్లా వీవర్స్ కమిటీ విభాగం అధ్యక్షులుగా జి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా ఎం నారాయణ, కార్యదర్శులుగా ఎస్ చిన్నసుబ్బారాయుడు, పి ఓబులేసు, జాయింట్ కార్యదర్శులుగా ఎన్ తులసన్న వీ లక్ష్మీనారాయణను ఎంపిక చేశారు.
- జిల్లా యూత్ విభాగం కమిటీ అధ్యక్షులుగా గుండం నాగేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులుగా అంబటి రవికుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షేక్‌హుస్సేన్, కార్యదర్శులుగా ఏవీ మధుసూదన్‌రెడ్డి, బి మహేశ్వరరెడ్డి, జాయింట్ కార్యదర్శులుగా టి చౌడయ్య, డి నాగేశ్వరరెడ్డి, జిల్లా వైఎస్సార్ సేవా దళ్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎల్‌వీ సుధాకర్‌రెడ్డి, కార్యదర్శులుగా జి నాగేశ్వరరెడ్డి, జి సురేష్‌కుమార్, జాయింట్ కార్యదర్శులుగా నరసింహులు, బి బ్రహ్మానందరెడ్డి, జిల్లా వైఎస్సార్ టీయూసీ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎం తిరుపాల్, కార్యదర్శులుగా యు సూర్య, షేక్‌మహబూబ్, జాయింట్ కార్యదర్శులుగా జి రామచంద్రుడు, ఎం శివరామిరెడ్డి ఎంపిక అయ్యారు.

వైఎస్సార్‌సీపీ డోన్ అనుబంధ కమిటీల ఎంపిక

డోన్ టౌన్ : వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాలకు సంబంధించి డోన్ నియోజకవర్గం నుంచి నూతన కార్యవర్గాన్ని, సభ్యులను నియమిస్తూ శుక్రవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు విడుదల అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.

- జిల్లా బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా పోస్టు ప్రసాద్, జనరల్ సెక్రెటరీగా కొండయ్య, సెక్రెటరీలుగా నాగరాజు, శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ వెంకటరాముడు ఎన్నికయ్యారు. జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా కొంత హెన్రీ బాబు, జనరల్ సెక్రెటరీగా మునిస్వామి, సెక్రెటరీలుగా రాజు, సుందర్‌రామ్, జాయింట్ సెక్రెటరీగా మహేష్ కుమార్, జిల్లా కల్చరల్ వింగ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా సోమశేఖర్, జనరల్ సెక్రెటరీగా వెంగల్ రెడ్డి, సెక్రెటరీలుగా క్రిష్టారెడ్డి, తిమ్మరాజు, జాయింట్ సెక్రెటరీలుగా జయరామయ్య, కృష్టారెడ్డి, జిల్లా ఐటీ వింగ్ కమిటీ జనరల్ సెక్రెటరీగా కృపాసాగర్ రెడ్డి, సెక్రెటరీలుగా ఎస్‌ఎండీ.రఫీ, నరసింహారెడ్డి, జాయింట్ సెక్రెటరీగాజాకీర్ హుస్సేన్ ఎంపికయ్యారు.
- జిల్లా మహిళా విభాగం కమిటీ జనరల్ సెక్రెటరీగా షకున్‌బీ, సెక్రెటరీలుగా సుమలత, హుస్సేన్‌బీ, జాయింట్ సెక్రెటరీలుగా లక్ష్మిదేవి, దూదేకుల అమ్మానీ, జిల్లా మైనార్టీ సెల్ కమిటీ జనరల్ సెక్రెటరీగా ఎస్.ఎం ఇమాముద్దీన్, సెక్రెటరీలుగా ఎస్‌ఎం.రఫీ, ఎంఎస్.మాబు, జాయింట్ సెక్రెటరీగా చాంద్‌బాషా ఎంపిక జరిగింది.
- జిల్లా పంచాయితీ రాజ్ వింగ్ కమిటీ జనరల్ సెక్రెటరీగా జయరామయ్య, సెక్రెటరీలుగా కెవి.భాస్కర్‌రెడ్డి, రాముడు, జాయింట్ సెక్రెటరీలుగా చిన్న మద్దమ్మ, పుల్లా రెడ్డి, జిల్లా పబ్లిసిటీ కమిటీ జనరల్ సెక్రెటరీగా రామ సుబ్బయ్య, సెక్రెటరీలుగా ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీలుగా మద్దిలేటి నాయుడు, మగ్బుల్ అహ్మద్ ఎంపిక అయ్యారు.
- జిల్లా రైతు విభాగం కమిటీ జనరల్ సెక్రెటరీగా వేమిరెడ్డి, సెక్రెటరీలుగా నాగిరెడ్డి, తిమ్మారెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా విష్ణువర్ధన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కమిటీ జనరల్ సెక్రెటరీగా లక్ష్మీ, సెక్రెటరీలుగా భాస్కర్, మద్దిలేటి, జాయింట్ సెక్రెటరీలుగా చిన్న గోవిందు, మధుశేఖర్ ఎంపిక జరిగింది.
- జిల్లా ఎస్టీ సెల్ కమిటీ జనరల్ సెక్రెటరీగా లక్ష్మీనాయక్, సెక్రెటరీలుగా వై.సుంకన్న, వి.సుంకన్న, జాయింట్ సెక్రెటరీలుగా బాలు నాయక్, పద్మావతి, జిల్లా స్టూడెంట్స్ విగ్ కమిటీ జనరల్ సెక్రెటరీగా రఘురామిరెడ్డి, సెక్రెటరీలుగా హాసన్ అహ్మద్, ప్రకాష్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా రవీంద్రనాథ్, జిల్లా వాణిజ్య విభాగపు కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా మురళీ కృష్ణ, జనరల్ సెక్రెటరీ కాలేషా, సెక్రెటరీలుగా నాగమద్దయ్య, ఎస్‌ఎం.ఆజామ్, జాయింట్ సెక్రెటరీలుగా హరికుమార్,)మల్లికార్జున ఎంపికయ్యారు.
- జిల్లా వికలాంగుల విభాగం కమిటీ జనరల్ సెక్రెటరీగా విశ్వరూప్, సెక్రెటరీలుగా మహేష్‌కుమార్, సురేష్, జాయింట్ సెక్రెటరీలుగా మోహన్, ఉష్పావతి, జిల్లా చేనేత విభాగం కమిటీ జనరల్ సెక్రెటరీగా కళావతి, సెక్రెటరీలుగా క్రిష్ణవేణి, హరిప్రసాద్, జాయింట్ సెక్రెటరీలుగా వెంకటయ్య, శేషిరెడ్డి, జిల్లా యూత్ వింగ్ కమిటీ వైస్ ప్రెశిడెంట్‌గా ప్రకాష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా సాధిక్, సెక్రెటరీలుగా రామకృష్ణ,)సలీం, జాయింట్ సెక్రెటరీగా మహేష్ ఎంపిక జరిగింది.
- జిల్లా వైఎస్సార్ సేవా దళ్ కమిటీ వైస్ ప్రెశిడెంట్‌గా ప్రభావతి, సెక్రెటరీలుగా రఘురామయ్య, మధుసూదనరెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా వెంకోబరావు, సుజాత, జిల్లా వైఎస్సార్ టీయుసీ కమిటీ జనరల్ సెక్రెటరీగా జంగం రెడ్డి, సెక్రెటరీలుగా రంగస్వామి, మద్దయ్య, జాయింట్ సెక్రెటరీలుగా మల్లికార్జున, ఎర్రమల ఎంపిక అయ్యారు.